# ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్

# ఆంధ్రప్రదేశ్ సర్కిల్

సర్క్యులర్ తేదీ 8.11.2018

## వేతన సవరణ తదితర డిమాండ్స్ పై మంత్రి గారిచ్చిన హామీల అమలు కోసం 14.11.2018న అన్ని జిల్లా కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించండి

**డిమాండ్స్:**

1. 1.1.2017 నుండి వేతన సవరణ
2. 1.1.2017 నుండి పెన్షన్ సవరణ
3. పే స్కేలు మ్యాగ్జిమమ్ పై కాకుండా బేసిక్ పే పై లెక్కించి పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు బిఎస్ఎన్ఎల్ ను అనుమతించాలి.
4. బిఎస్ఎన్ఎల్ కు 4జి స్పెక్ట్రమ్ కేటాయించాలి.
5. బిఎస్ఎన్ఎల్ రిక్రూటీస్ కు 2వ పిఆర్సి ప్రకారం సూపర్ యన్యుయేషన్ బెనిఫిట్సు అమలు చేయాలి.

బిఎస్ఎన్ఎల్ నాన్ -ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ లు అనేక పోరాటాలు చేసిన అనంతరం 24.2.2018న ఏయూఎబి (అల్ యూనియన్స్ & సోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్) నాయకులతో కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ మనోజ్ సిన్హా గారు జరిపిన చర్చలలో పై డిమాండ్స్ పరిష్కారానికి హామీ ఇచ్చారు. కానీ ఇవి అమలు చేయుటకు డిఓటి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కాబట్టి ఏయూఎబి పిలుపునునుసరించి 29.10.2018న ప్రెస్ కాన్ఫరెన్సులను, 30.10.2018న ధర్నాలు దేశ వ్యాపితముగా నిర్వహించాము. తదుపరి 2.11.2018న డిఓటి సెక్రెటరీ శ్రీమతి అరుణా సుందర రాజన్ గారు ఏయూఎబి నాయకులతో చర్చించారు.

"ఆర్థిక స్థోమత" నిబంధననుండి మినహాయింపునిచ్చి బిఎస్ఎన్ఎల్ లో వేతన సవరణకు అనుమతించాలని కోరుతూ కేబినెట్ నోట్ తయారు చేసి కేబినెట్ ఆమోదానికి పంపిస్తామని మంత్రిగారు ఇచ్చిన హామీ విషయం లో బిఎస్ఎన్ఎల్ నుండి కొన్ని ప్రశ్నలను ఒక వారం లోగా అడుగుతామని, వీటికి జవాబు వచ్చిన అనంతరం తగు చర్య తీసుకుంటామని, వీలయినంత త్వరగా ఈ పని చేస్తామని డిఓటి సెక్రెటరీ అన్నారు. బిఎస్ ఎన్ఎల్ కు 4జి

స్పెక్ట్రమ్ కేటాయింపుకు సంబంధించిన కేబినెట్ నోట్ ను ఇతర మంత్రిత్వ శాఖల పరిశీలనకు పంపించామని, త్వరలోనే దానిని కేబినెట్ అనుమతికి పంపిస్తామని అన్నారు. డిఓటి కి బిఎస్ఎన్ఎల్ చెల్లించే పెన్షన్ కంట్రిబ్యూషన్ పే స్కేలు మ్యాగ్జిమమ్ పై కాకుండా బేసిక్ పే పై చెల్లించేందుకు డిఓటి సిఫార్సు చేసి దానిని డిఓఈ (డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్) ఆమోదం కోసం వచ్చే వారం లోగా పంపిస్తామని అన్నారు. ఉద్యోగుల పే రివిజన్ తో పెన్షన్ రివిజన్ ను ముడిపెట్టకూడదని ఏయూఏబి చేస్తున్న వాదన సమంజసమేనని డిఓటి సెక్రెటరీ గుర్తించినట్లుగా అనిపించింది. ఈ విషయమై వెంటనే తనతో చర్చించాలని మెంబర్(సర్వీసెస్) ను ఆదేశించారు. బిఎస్ఎన్ఎల్ రిక్రూటీస్ కు 30 శాతం సూపర్ యాన్యువేషన్ బెనిఫిట్సు సమస్యని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటే పరిష్కరించాలని డిఓటి సెక్రెటరీ అన్నారు. మరో 2 శాతం పెంచే విషయం పరిశీలిస్తున్నామని బిఎస్ఎన్ఎల్ సిఎండి హామీ యిచ్చారు.

డిఓటి సెక్రెటరి తో సమావేశం ముగిసిన అనంతరం ఏయూఏబి సమావేశమై ఈ చర్చలపై సమీక్షించింది. 4 జి స్పెక్ట్రమ్ కేటాయింపు, పెన్షన్ కంట్రిబ్యూషన్, పెన్షన్ రివిజన్ పై చర్చలు సంతృప్తి కరముగా వున్నట్లు భావించింది. సెక్రెటరీ టెలికాం వైఖరి సానుకూలముగా వున్నప్పటికి పే రివిజన్ విషయములో చెప్పుకోదగిన ప్రగతి లేదని భావించింది. కాబట్టి 14.11.2018న తలపెట్టిన ర్యాలీలు పెద్ద ఎత్తున జరపాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపుననుసరించి అన్ని జిల్లాలలో ఏయూఏబి లో వున్న యూనియన్లు అసోసియేషన్లు భారీ స్థాయిలో ఈ ర్యాలీ (ఊరేగింపు) లను సమైక్యముగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో

(Ch. Chandrasekhara Rao)
CS, NFTE AP.

(P. ASOKABABU)
CS BSNLEU

CS ATM BSNL

(J. UMAMAHESWARARAO)
CS, SNEA, AP.

(Bh. SIVA RAMAKUMAR)
DS, AIBSNLEA, VJA.
FOR CS AIBSNLEA

(K. SRINIVASA RAO)
CP, AIGETOA
FOR C.S AIGETOA